BHARATH SAMACHAR DIGITAL

10, సెప్టెంబర్ 2026, గురువారం | భారత్ సమాచార్

# కష్టాలను అధిగమించి ఘన విజయం.. నిఖితకు 5 గోల్డ్ మెడల్స్



**భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా:** ఐడీఏ బొల్లారానికి చెందిన ఆటో డ్రైవర్ కుమార్తె బేగంపేట నిఖిత అరుదైన ఘనత సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీలోని కెమిస్ట్రీ విభాగంలో ప్రతిభ కనబరిచి ఏకంగా ఐదు గోల్డ్ మెడల్స్ సాధించారు. తన ప్రతిభతో ఉన్నత విద్యలో సత్తా చాటిన నిఖితకు పలువురు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నిఖిత నివాసానికి వెళ్లి ఆమెను ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నిఖిత పట్టుదలతో చదువుకొని ఐదు గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు.

నిఖిత విజయం నేటి యువతకు ఆదర్శమని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. నిఖిత ఉన్నత విద్య, పరిశోధనలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

నిఖిత భవిష్యత్తులో ఉన్నత విద్య, పరిశోధన రంగంలో ముందుకు సాగేందుకు తనవంతు సహకారం అందిస్తానని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆమె సాధించిన విజయాలు బొల్లారం ప్రాంతానికి, విద్యార్థులకు గర్వకారణమని పేర్కొన్నారు.

© 2026 Bharath Samachar